

ఒప్పంద పత్రాలు చూపిస్తున్న
కోల్ ఇండియా అధికారి, హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్

బొగ్గు గనుల్లో హరిత విప్లవం

● పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి ● హార్ట్ ఫుల్‌నెస్ సంస్థతో ఒప్పందం

షాద్‌నగర్ అర్బన్/నందిగామ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా బొగ్గుతీసి నిరుపయోగంగా వదిలేసిన గనుల్లో పచ్చదనాన్ని పెంచి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో గురువారం బొగ్గు, గనుల శాఖలకు సంబంధించిన సలహా సంఘ సమావేశం జరిగింది. మంత్రి కిషన్‌రెడ్డితో పాటు సహాయ మంత్రి సతీష్‌చంద్ర దుబే, గనులశాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు, కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్, పలువురు సీఎండీలు పాల్గొన్నారు. నిరుపయోగంగా ఉన్న బొగ్గు గనుల్లో పచ్చదనాన్ని పెంపొందించి, పర్యాటక కేంద్రాలుగా వృద్ధి చేయడానికి శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ నుంచి సాంకేతిక విజ్ఞానాన్ని, సలహాలను తీసుకోవాలని నిర్ణయించారు. మంత్రుల సమక్షంలో కోల్ ఇండియా, సింగరేణి సంస్థలతో రాంచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కోల్ ఇండియా లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ అచ్యుత్ ఘటక్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్‌తో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి, మార్చుకున్నారు.



ఆపరేషన్ ముస్కాన్‌పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా

ఆపరేషన్ ముస్కాన్ సాగాలి

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్ సాగాలని కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆపరేషన్ ముస్కాన్(11)పై సమీక్ష ఏర్పాటు చేశారు. పోలీస్, రెవెన్యూ, కార్మిక, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలతో కలెక్టర్ చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో అనాథ పిల్లలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. పని ప్రాంతాలు, బస్టాండ్లలో గుర్తించిన వారి వివరాలను సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ శైలజ, ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జాసన్, డీఈఓ రోహిణి, డీసీపీఓ శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ సమీక్షలో కలెక్టర్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌పై కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అరుంధతి పట్నాయక్ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 29 వేల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మొబైల్ ఎక్స్‌రే మిషన్లు అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు.

వాట్సాప్‌లో ఆస్తి పన్ను చెల్లింపు!

● అధునాతన సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్న జీహెచ్‌ఎంసీ

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పన్ను చెల్లింపునకు సాంకేతిక సేవల వినియోగ విస్తృతి పెంచాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. వాట్సాప్ ద్వారా బిల్లు చెల్లించే సేవలను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు చేపట్టింది. సాంకేతిక సంస్థల నుంచి ప్రతిపాదనల కోసం ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ(ఈఓఐ) నోటిఫికేషన్ ప్రకటించింది. వాట్సాప్‌లో బిజినెస్ అకౌంట్ ఓపెన్ చేయడం ద్వారా ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముతోపాటు సంస్థకు రావాల్సిన ఇతరత్రా ఆదాయాల వసూలుకు శ్రీకారం చుట్టనున్నారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్/డెబిట్ కార్డులు, యూపీఐ ద్వారా పన్ను చెల్లించవచ్చని ఓ అధికారి తెలిపారు.

వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని

'నూజివీడు సీడ్స్' ఎదుట రైతుల ఆందోళన

పేట్‌బషీరాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని సీడ్స్ పరిశ్రమ ఎదుట రైతులు గురువారం ఆందోళనకు దిగారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల్ గెరిల్ల తండాకు చెందిన 150మంది రైతులు డీసీఎం, కార్లలో తరలివచ్చి కొంపల్లి మున్సిపల్ పరిధిలోని నూజివీడు సీడ్స్ పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. తమకు రూ. 1.50 కోట్లు రావాలని, పండించిన పంటకు డబ్బులు ఇవ్వకపోవడంతో ట్రాక్టర్ల కిస్తీలు కట్టలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదన్నారు. సోమవారం డబ్బులు ఇస్తామని నూజివీడు సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ హరిప్రసాద్ రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.

డాక్టర్ల కోసం క్లినిక్ టు కెమెరా పేరిట బూట్ క్యాంప్

● ఆగస్ట్, సెప్టెంబరులో నిర్వహణ



మణి పవిత్ర

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అర్హత, నైపుణ్యంగల డాక్టర్లు ఆన్‌లైన్‌లో సమాచారం పంచుకోవడానికి ముందుకొస్తే అసత్య వార్తలను అడ్డుకోవచ్చన్నారు క్రియేటివ్ వెర్స్ స్టూడియో అధినేత్రి డాక్టర్ మణి పవిత్ర. క్లినిక్ టు కెమెరా అంటూ ఇటీవల తాము నిర్వహించిన బూట్ క్యాంప్‌నకు అపూర్వ స్పందన లభించిందని, అదే తరహా బూట్ క్యాంప్‌లను ఆగస్ట్, సెప్టెంబరులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్యాంప్‌లకు కొంతమంది డాక్టర్లు పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్‌లో అర్హత గల డాక్టర్లు కనిపించాల్సిన ఆవశ్యకతను వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని సంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం చాలా మంది ఆరోగ్య సమాచారం రీల్స్ ద్వారా పొందుతున్నారు. యూట్యూబ్ వీడియోలలో చూసినదే అసలైన సమాచారమనుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో డాక్టర్లు నిశ్శబ్దంగా ఉండటం ఎంతమేరకు సబబు అని ప్రశ్నించారామె.

రియల్ ఎస్టేట్ పేరుతో భారీ మోసం

(5వ పేజీ తరువాయి)

వసూలు చేశారు. ఈ మొత్తానికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు ఇచ్చారు. వీరికి కొన్ని నెలల పాటు వడ్డీ చెల్లింపులు చేశారు. ఆ తరువాత పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన బాధితులు బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు బెంగళూరులో మహేష్‌ను, నెల్లూరులోని కందుకూరులో ఉజ్వలను అరెస్టు చేసినట్లు డీసీపీ తెలిపారు. అయితే, ఫైన్ సొల్యూషన్స్, వెస్ట్రన్ ఆక్వా పేరుతో మహేష్ మరో రెండు కంపెనీలను కూడా ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్టు ఆయన తెలిపారు. కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఆగస్టు 13న దివ్యాంగుల మహాగర్జన

బర్కత్‌పుర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15 వేలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆగస్టు 13న దివ్యాంగులు, ఆసరా పెన్షన్‌దారుల మహాగర్జన నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎల్‌బీ స్టేడియంలో మహాగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న దివ్యాంగ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పలు దివ్యాంగ సంఘాల నేతలు ఎల్.గోపాల్ రావు, అందె రాంబాబు, సుజాత సూర్యవంశీ, భవానీ చౌదరి, చెరుకు నాగభూషణం, కె.జంగయ్య, కొల్లి నాగేశ్వరరావు, బి.కె.నర్సింహ, ఎం.నర్సింహ, వంశ రాజ్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మహాకాళి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

డీజేలకు అనుమతి లేదు : డీసీపీ

అడ్డగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని మహాకాళి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. గురువారం నార్త్‌జోన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకునేందుకు బోనంతో వచ్చే మహిళలకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫలహార బండ్ల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదన్నారు. జాతరలో పోలీసులు భక్తులకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గణపతి ఆలయంలో గురుపూర్ణిమ

రాయదుర్గం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో గురుపూర్ణిమ ఉత్సవాలు ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5.30 గంటల నుంచి సాయిబాబాకు కాగడహారతి, ఉదయం 7 గంటల నుంచి గణపతి, దత్తాత్రేయస్వామి, సాయిబాబాకు పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు సాయి అష్టోత్తరాలు, విష్ణు సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తర పఠనం, ఉదయం 10 గంటలకు సాయిబాబా సత్య వ్రతములు, అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 35, వంకాయ 28, బెండకాయ 50, పచ్చిమిర్చి 50, బజ్జిమిర్చి 33, కాకరకాయ 45, బీరకాయ 38, క్యాబేజీ 18, బీన్స్ 95, క్యారెట్ 40, గోబిపువ్వు 23, దొండకాయ 35, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 27, క్యాప్సికం 61, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ 23, కంద 55, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 26, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 4-5, చిలగడదుంప 23, గుమ్మడికాయ 15, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 45, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

తడిపొడి చెత్తను స్వచ్ఛ ఆటోలకు అందించండి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



స్వచ్ఛ ఆటోలను కార్మికులకు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

చందానగర్, హైదర్‌నగర్, జూలై3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ముఖ్యనగరాల సరసన గ్రేటర్ హైదరాబాద్ చేరాలంటే ప్రతీ ఒక్కరు ఇళ్లల్లోని చెత్తచెదారంను తడిపొడిగా చేసి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా వరకు, హైటెక్ సిటీ టవర్ నుంచి కమాన్ రోడ్డుకు ఇరువైపులా చెత్తచెదారం తొలగించేందుకు కావలసిన స్వచ్ఛ ఆటోలను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులకు ఆటోలను అందజేశారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ మెట్రోస్టేషన్ నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా వరకు, సైబర్‌టవర్ నుంచి హైటెక్స్ వరకు ఇరువైపులా ప్రధాన రహదారుల్లో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్‌కు చెందిన మూడు స్వచ్ఛ ఆటోలను డీసీ మోహన్‌రెడ్డి, ఏఎంహెచ్‌ఓ రవి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి డ్రైవర్లకు ఎమ్మెల్యే వాహనాలను అందజేశారు. కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి.మోహన్‌రెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

● కొండాపూర్ డివిజన్ మార్తాండ్‌నగర్, ప్రేమ్‌నగర్ కాలనీలో హరిశ్చంద్ర హిందూ శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన కార్యాలయంలో స్థానికులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే, శ్మశాన వాటిక అభివృద్ధికి కృషిచేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలో పూర్తిఅయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హరిశ్చంద్ర హిందూ శ్మశాన వాటిక అధ్యక్షుడు శ్రీనివాస్‌చౌదరి, ఉపాధ్యక్షుడు తిరుపతి, జనరల్ సెక్రటరీ సంతోష్, ట్రెజరర్ రాజు, రమేష్ పటేల్, వెంకటేశ్వరరావు, కట్ట శ్రీనివాస్, యాదగిరి, దామోదర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ నాలా పరిశీలించిన రంగనాథ్



బాలానగర్‌లోని లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్

కూకట్‌పల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ నాలా పరిధిలో ఉన్న లోతట్టు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. బాలానగర్, ఫతేనగర్ పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం హైడ్రా అధికారులు బాలానగర్‌లోని లోతట్టు ప్రాంతాలైన సాయినగర్, వినాయకనగర్, చెరబండరాజునగర్‌లలో పర్యటించారు. కళ్యాణ్‌నగర్, రాజుకాలనీలో ఉన్న ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో నాలాలు పొంగి పలు కాలనీలలో ఉన్న ఇళ్లలోకి నీరుచేరుతుందన్నారు. నాలా పరిధిలో ఉన్న ఆక్రమణలు తొలగించడంతో పాటు నాలా పరిధి మరింత విస్తరించేలా చూడాలని హైడ్రా కమిషనర్‌ను కోరడంతో వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మరికొద్ది రోజుల్లో నాలా ఆక్రమణలపై వివరాలు సేకరించి లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హైడ్రా అధికారులు కాలనీవాసులకు తెలిపారు. టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, బాలానగర్, ఫతేనగర్‌లో ఉన్న ఆక్రమణలు తొలగించి లోతట్టు పాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని హైడ్రా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, యుగంధర్‌రెడ్డి, ఆకుల నరేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ సభ్యులకు క్రీడా కిట్ల పంపిణీ



యూత్ సభ్యులకు క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న
ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

హైదర్‌నగర్, జూలై3 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వివేకానందనగర్, ఈనాడు కాలనీ, మాధవరం కాలనీ, సప్తగిరికాలనీ, ఆర్‌కే స్ట్రీట్, వెంకటేశ్వరనగర్ 33బ్లాక్, శాంతినగర్, రామకృష్ణనగర్, కమల ప్రసన్ననగర్, రీక్షాపుల్లర్స్ కాలనీల యూత్ సభ్యులకు క్రీడాసామగ్రి వాలీబాల్, షటిల్, క్యారం బోర్డులు, చెస్‌వంటి సామగ్రిని ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేట్ ఉప్పలపాటి శ్రీకాంత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, యువత క్రీడా సామగ్రి కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిభ, నైపుణ్యత, సామర్థ్యాలను వెలికితీసి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, హరినాథ్, ఎండీ ఇబ్రహీం, రాంచందర్, శ్రీనివాస్‌రెడ్డి, పురెందర్‌రెడ్డి, చంద్రమోహన్‌సాగర్, లింగయ్య, శేఖర్, మేజేష్, లక్ష్మీనారాయణ, దయాసాగర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



సీసీరోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీలో నిర్మాణ పనులు జరుగుతున్న డ్రైనేజీ, సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మొగులమ్మ కాలనీలో నూతన డ్రైనేజీ లైను నిర్మాణ పనులు ఇటీవలే పూర్తయ్యాయి. త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, జాన్, సీహెచ్ భాస్కర్, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి భద్రాచల రామదాసు కీర్తనల గానం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ధర్మవర్ధిని ట్రస్ట్, విజయగణపతి దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5, 6 తేదీల్లో కేపీహెచ్‌బీ తొమ్మిదోఫేజ్‌లో భద్రాచల రామదాసు కీర్తనల గానం, వ్యాఖ్యానం ఉంటుందని నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, డా.శేషులత విశ్వనాథ్ హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటలకు జరిగే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎల్‌బీ స్టేడియం సభను విజయవంతం చేయాలి



కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సారయ్య, బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎల్‌బీ స్టేడియంలో శుక్రవారం జరగనున్న కాంగ్రెస్ పార్టీ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ సారయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మూసాపేట్‌లోని పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశమై చర్చించారు. మల్లికార్జున ఖర్గే సమావేశానికి కూకట్‌పల్లి నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీగా తరలిరావాలని వారు కోరారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్



జడ్సీ అపూర్వ్ చౌహాన్‌తో సమావేశమైన బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు అందుబాటులో ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో జడ్సీ అపూర్వ్‌చౌహాన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను తెలుసుకున్నారు. వర్షాకాలంలో నీరు నిల్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎంపీ ఈటలకు ఆహ్వానం



కేపీహెచ్‌బీకాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో ఛత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహా ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలంటూ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆ సంఘం అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్ ఆహ్వానం అందజేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు వివేకానంద విగ్రహ ప్రారంభం కార్యక్రమం ఉంటుందని వేణుగోపాల్ తెలిపారు.



రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్
- హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

బీటెక్‌లో క్వాంటమ్ కంప్యూటింగ్!

జేఎన్‌టీయూ కొత్త సిలబస్‌లో చేర్చాలని నిపుణుల నిర్ణయం



జేఎన్‌టీయూ మెయిన్ గేట్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈ తరం ఇంజనీరింగ్ విద్యార్థులకు భవిష్యత్తు తరం (నెక్స్ట్ జెనరేషన్) టెక్నాలజీస్‌ను బోధించేలా జేఎన్‌టీయూ సిలబస్ రూపుదిద్దుకుంటోంది. నాలుగేళ్ల ఇంజనీరింగ్ అండర్ గ్రాడ్యుయేట్ (బీటెక్) కోర్సుల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు అమితంగా ఆసక్తి చూపుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్), డేటా సైన్స్ (డీఎస్) వంటి ఎమర్జింగ్ టెక్నాలజీతో పాటు ప్రపంచమంతా ఎదురుచూస్తున్న క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కూడా సిలబస్‌లో చేర్చాలని తాజాగా నిర్ణయించారు. ప్రపంచంతో పోటీపడే విధంగా ఇంజనీరింగ్ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు జేఎన్‌టీయూ ఆర్25 రెగ్యులేషన్స్ కింద కొత్త సిలబస్‌ను రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీబీసీఎస్ విధానం, నచ్చిన సబ్జెక్టులను ఎంచుకునేందుకు క్రెడిట్స్ మినహాయింపు, నాన్ క్రెడిట్ కోర్సులకు క్రెడిట్స్ వర్తింపు, మ్యాథమేటిక్స్‌లో ల్యాబ్ పరీక్షలు వంటి సంస్కరణలను సిలబస్‌లో చేర్చిన వర్సిటీ ఉన్నతాధికారులు తాజాగా క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కూడా ఒక యూనిట్‌గా లేదా ఒక సబ్జెక్టుగా బోధించాలని నిర్ణయానికి వచ్చారు. మరో రెండ్రోజుల పాటు సమావేశంలో చర్చించిన మీదట కొత్త సిలబస్‌ను అధికారులు అందుబాట్లోకి తీసుకురానున్నారు.

సిలబస్ రూపకల్పనపై కసరత్తు

యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో సిలబస్ రూపకల్పనపై గురువారం తుది కసరత్తు ప్రారంభమైంది. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశాల్లో ఇండస్ట్రీ, అకడమిక్ ఎక్స్‌పర్ట్స్ నుంచి క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపై విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటింగ్‌కు అధిక ప్రాధాన్యతను ఇస్తుండడం, ఇప్పటికే ఆ రాష్ట్రంలోని కొన్ని యూనివర్సిటీల్లో ఈ కోర్సును ప్రవేశపెట్టినట్లు కొందరు సభ్యులు బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ల దృష్టికి తెచ్చారు. దీంతో ఈ ఏడాది నుంచి అమల్లోకి రానున్న బీటెక్ సిలబస్‌లో తప్పనిసరిగా క్వాంటమ్ కంప్యూటింగ్‌ను చేర్చాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. వాస్తవానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగాలకే పరిమితం చేయాలని భావించగా, సివిల్, మెకానికల్ విద్యార్థులు, ఆచార్యుల నుంచి ఈ సబ్జెక్టు కోసం డిమాండ్ వచ్చినట్లు తెలిసింది. సంక్లిష్టమైన ఆప్టిమైజేషన్ సమస్యలను అత్యంత సులువుగా పరిష్కరించగలిగే సత్తా క్వాంటమ్ కంప్యూటర్స్‌కు ఉంటుందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న క్లాసికల్ కంప్యూటర్ల కంటే క్వాంటమ్ కంప్యూటర్లు అత్యంత భద్రత, లక్షల రెట్ల వేగంతో పనిచేస్తాయని ఫిజిక్స్ విభాగం ఆచార్యుడు ఒకరు వెల్లడించారు. ప్రపంచమంతా క్వాంటమ్ కంప్యూటర్స్ కోసం ఎదురుచూస్తున్నందున వర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఒక కోర్సుగా ప్రవేశపెడితే బాగుంటుందని కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఒకరిద్దరు ప్రొఫెసర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



ఒప్పంద పత్రాలు చూపిస్తున్న కోల్ ఇండియా అధికారి, హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్

బొగ్గు గనుల్లో హరిత విప్లవం

● పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి ● హార్ట్ ఫుల్‌నెస్ సంస్థతో ఒప్పందం

షాద్‌నగర్ అర్బన్/నందిగామ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా బొగ్గుతీసి నిరుపయోగంగా వదిలేసిన గనుల్లో పచ్చదనాన్ని పెంచి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో గురువారం బొగ్గు, గనుల శాఖలకు సంబంధించిన సలహా సంఘ సమావేశం జరిగింది. మంత్రి కిషన్‌రెడ్డితో పాటు సహాయ మంత్రి సతీష్‌చంద్ర దుబే, గనులశాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు, కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్, పలువురు సీఎండీలు పాల్గొన్నారు. నిరుపయోగంగా ఉన్న బొగ్గు గనుల్లో పచ్చదనాన్ని పెంపొందించి, పర్యాటక కేంద్రాలుగా వృద్ధి చేయడానికి శ్రీ రామచంద్రమిషన్ హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ నుంచి సాంకేతిక విజ్ఞానాన్ని, సలహాలను తీసుకోవాలని నిర్ణయించారు. మంత్రుల సమక్షంలో కోల్ ఇండియా, సింగరేణి సంస్థలతో రాంచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కోల్ ఇండియా లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ అచ్యుత్ ఘటక్, సింగరేణి సీఎండీ బల్‌రాం నాయక్‌తో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి, మార్చుకున్నారు.



ఆపరేషన్ ముస్కాన్‌పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా

ఆపరేషన్ ముస్కాన్ సాగాలి

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్ సాగాలని కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆపరేషన్ ముస్కాన్(11)పై సమీక్ష ఏర్పాటు చేశారు. పోలీస్, రెవెన్యూ, కార్మిక, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలతో కలెక్టర్ చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో అనాథ పిల్లలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. పని ప్రాంతాలు, బస్టాండ్లలో గుర్తించిన వారి వివరాలను సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ శైలజ, ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జాసన్, డీఈఓ రోహిణి, డీసీపీఓ శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ సమీక్షలో కలెక్టర్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌పై కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అరుంధతి పట్నాయక్ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 29 వేల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మొబైల్ ఎక్స్‌రే మిషన్లు అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు.

వాట్సాప్‌లో ఆస్తి పన్ను చెల్లింపు!

● అధునాతన సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్న జీహెచ్ఎంసీ

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పన్ను చెల్లింపునకు సాంకేతిక సేవల వినియోగ విస్తృతి పెంచాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. వాట్సాప్ ద్వారా బిల్లు చెల్లించే సేవలను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు చేపట్టింది. సాంకేతిక సంస్థల నుంచి ప్రతిపాదనల కోసం ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ(ఈఓఐ) నోటిఫికేషన్ ప్రకటించింది. వాట్సాప్‌లో బిజినెస్ అకౌంట్ ఓపెన్ చేయడం ద్వారా ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముతోపాటు సంస్థకు రావాల్సిన ఇతరత్రా ఆదాయాల వసూలుకు శ్రీకారం చుట్టనున్నారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్/డెబిట్ కార్డులు, యూపీఐ ద్వారా పన్ను చెల్లించవచ్చని ఓ అధికారి తెలిపారు.

వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని

'నూజివీడు సీడ్స్' ఎదుట రైతుల ఆందోళన

పేట్‌బషీరాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని సీడ్స్ పరిశ్రమ ఎదుట రైతులు గురువారం ఆందోళనకు దిగారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల్ గెరిల్ల తండాకు చెందిన 150మంది రైతులు డీసీఎం, కార్లలో తరలివచ్చి కొంపల్లి మున్సిపల్ పరిధిలోని నూజివీడు సీడ్స్ పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. తమకు రూ. 1.50 కోట్లు రావాలని, పండించిన పంటకు డబ్బులు ఇవ్వకపోవడంతో ట్రాక్టర్ల కిస్తీలు కట్టలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదన్నారు. సోమవారం డబ్బులు ఇస్తామని నూజివీడు సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ హరిప్రసాద్ రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.

డాక్టర్ల కోసం క్లినిక్ టు కెమెరా పేరిట బూట్ క్యాంప్

● ఆగస్ట్, సెప్టెంబరులో నిర్వహణ



మణి పవిత్ర

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అర్హత, నైపుణ్యంగల డాక్టర్లు ఆన్‌లైన్‌లో సమాచారం పంచుకోవడానికి ముందుకొస్తే అసత్య వార్తలను అడ్డుకోవచ్చన్నారు క్రియేటివ్ వెర్స్ స్టూడియో అధినేత్రి డాక్టర్ మణి పవిత్ర. క్లినిక్ టు కెమెరా అంటూ ఇటీవల తాము నిర్వహించిన బూట్ క్యాంప్‌నకు అపూర్వ స్పందన లభించిందని, అదే తరహా బూట్ క్యాంప్‌లను ఆగస్ట్, సెప్టెంబరులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్యాంప్‌లకు కొంతమంది డాక్టర్లు పేర్లు నమోదు చేసుకున్నార న్నారు. ఆన్‌లైన్‌లో అర్హత గల డాక్టర్లు కనిపించాల్సిన ఆవశ్యకతను వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని సంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం చాలామంది ఆరోగ్య సమాచారం రీల్స్ ద్వారా పొందుతున్నారు. యూట్యూబ్ వీడియోలలో చూసినదే అసలైన సమాచారమనుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో డాక్టర్లు నిశ్శబ్దంగా ఉండటం ఎంతమేరకు సబబు అని ప్రశ్నించారామె.

రియల్ ఎస్టేట్ పేరుతో భారీ మోసం

(5వ పేజీ తరువాయి)

వసూలు చేశారు. ఈ మొత్తానికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు ఇచ్చారు. వీరికి కొన్ని నెలల పాటు వడ్డీ చెల్లింపులు చేశారు. ఆ తరువాత పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన బాధితులు బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు బెంగళూరులో మహేష్‌ను, నెల్లూరులోని కందుకూరులో ఉజ్వలను అరెస్టు చేసినట్లు డీసీపీ తెలిపారు. అయితే, షైన్ సొల్యూషన్స్, వెస్ట్రన్ ఆక్వా పేరుతో మహేష్ మరో రెండు కంపెనీలను కూడా ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్లు ఆయన తెలిపారు. కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

కంకర తేలి.. గుంతలు పడి.. అధ్వానంగా భగత్‌సింగ్‌నగర్ రోడ్డు

● మరమ్మతులు పట్టని అధికారులు
● రాకపోకలకు స్థానికుల అవస్థలు

కుత్బుల్లాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్‌లోని ప్రధాన రహదారి కంకర తేలి, గుంతలు పడి నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేని విధంగా తయారైంది. రోడ్డు గుంతల్లో వర్షపు నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా భగత్ సింగ్‌నగర్‌లోని రోడ్ నెంబర్ 18 ప్రారంభంతో పాటు బొడ్రాయి ముందు భాగంలో గుంతలు ఎక్కువగా ఏర్పడి రోడ్డు ధ్వంసమైంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు కంకర తేలి నడవలేని విధంగా మారింది. భగత్‌సింగ్ విగ్రహం సమీపంలో రోడ్డు మరీ అధ్వానంగా తయారైంది. దుర్గయ్యనగర్ వెళ్లే మూల మలుపులో మ్యాన్‌హోళ్లు శిథిలమై రోడ్డు లోపలికి కుంగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. నిత్యం ఆ రోడ్డు మీదుగా ప్రయాణం చేసే అధికారులకు మా రోడ్డు దుస్థితి కన్పించడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ పాఠశాల, బొడ్రాయి రోడ్డును అభివృద్ధి చేసి ప్రమాదాలను అరికట్టాలని భగత్‌సింగ్‌నగర్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



బొడ్రాయి ఎదురుగా శిథిలమైన రోడ్డు



ప్రభుత్వ పాఠశాల ఎదురుగా రోడ్డు దుస్థితి ఇదీ..



రోడ్ నంబర్ 18 వద్ద కంకర తేలి గుంతగా మారిన రోడ్డు



ఎమ్మెల్సీ కవితను కలిసిన మున్నూరు కాపు పటేల్ సంఘం సభ్యులు

'రైల్‌రోకో'కు మున్నూరు కాపు సంఘం మద్దతు

దుండిగల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను గురువారం మున్నూరుకాపు పటేల్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తూ ఆమె ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించే రైల్ రోకో కార్యక్రమానికి మున్నూరు కాపు పటేల్ సంఘం తరఫున మద్దతు ప్రకటించారు. అనంతరం కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ కవితను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు. చంద్రగిరి సతీష్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, సునీల్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌గా సుజాత

గాజులరామారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్‌గా పి.సుజాత నియమితులయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ అబ్దుల్‌రెహ్మాన్ కీసర ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కీసర మండల తహసీల్దార్‌గా పని చేస్తున్న సుజాతను కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. త్వరలోనే ఆయన బాధ్యతలు తీసుకుంటారని అధికారులు తెలిపారు.



ప్రభుత్వ కాలేజీ ముందు ఫెక్సీలతో నిరసన తెలుపుతున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి: యూఎస్ఎఫ్ఐ

షాపూర్‌నగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రూ. 7,200 కోట్ల స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ముందు యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత పదేళ్లుగా ఫీజురీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ లు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. వాటిని ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, యాజమాన్యం వేధింపులకు గురికాకముందే రీయింబర్స్‌మెంట్ మంజూరు చేయాలన్నారు. విద్యారంగంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, గణేష్, సాయి, స్వప్న పాల్గొన్నారు.



సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకూ పోరు

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్


షాపూర్‌నగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ఈనెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను, ఉద్యోగులను, అన్ని వర్గాల ప్రజలను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ కోరారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో గురువారం కార్మికులు, ఉద్యోగులతో కలిసి ఆయన సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేందుకు బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్‌లు అమల్లోకి రాకముందే పారిశ్రామికవాడల్లో యజమానులు వలస కార్మికులకు అధికారికంగానే 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పెద్ద కెమికల్ కంపెనీలు కాంట్రాక్ట్ పేరుతో కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, దేవదానం, శ్రీనివాస్, కరుణాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న కార్మిక సంఘాల నేతలు

'సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి'

కవాడిగూడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆటో, మోటార్ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ పిలుపు ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆటో, మోటార్ కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి బాగ్‌లింగంపల్లి, ఆర్టీసీ కళాభవన్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, అశోక్‌నగర్, జవహర్‌నగర్ మీదుగా ఇందిరాపార్కు, ధర్నాచౌక్ వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీయూసీఐ, బీఆర్‌టీయూ, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఏడీఓడబ్ల్యూఏ యూనియన్ల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీయూసీఐ అనుబంధ తెలంగాణ ప్రొగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.ప్రవీణ్, టీయూసీఐ నాయులు జి.లింగం గౌడ్, టి.నారాయణ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటేష్, జిల్లా నాయకులు ఎస్.అశోక్, సీఐటీయూ నాయులు పి.శ్రీకాంత్, కె.అజయ్‌బాబు, ఐఎఫ్‌టీయూ నాయకులు పి.రాంరెడ్డి, ఎల్.కొండల్, యాదగిరితోపాటు వందలాదిమంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న కాలనీల ప్రతినిధులు

కమ్యూనిటీహాళ్లకు నిధులు కేటాయించండి

● ఎంపీ ఈటలకు కాలనీల ప్రతినిధుల విజ్ఞప్తి

పేట్‌బషీరాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీహాళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫస్ట్ ఎవెన్యూ, ఎంఎన్‌రెడ్డినగర్ కాలనీల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీని గురువారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీహాళ్లు లేకపోవడంతో తమ కాలనీవాసులు ఏదైనా సమావేశం, శుభకార్యం వంటివి నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫస్ట్ ఎవెన్యూ, ఎంఎన్‌రెడ్డినగర్ కాలనీల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి స్థలాలు ఉన్నాయని, అక్కడ నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫస్ట్ ఎవెన్యూ కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరావు, మధుగౌడ్, నరేందర్ రెడ్డి, రామిరెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక..



సీపీఐకి చెందిన ఎంఎల్సీ నెల్లికంటి సత్యం గురువారం నిజాంపేట కార్పొరేషన్‌కు చెందిన కమ్యూనిస్టు నాయకులతో కలిసి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ సత్యంను శంబీపూర్ రాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

- (దుండిగల్-ఆంధ్రజ్యోతి)

'ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం-పర్యావరణాన్ని కాపాడదాం'

గాజులరామారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం' అని టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన గాజులరామారంలో జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ, మార్కెట్‌కు వెళ్లేప్పుడు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగులు కాకుండా జూట్‌బ్యాగులను వెంట తీసుకెళ్లాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించి మొక్కలను నాటి ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. ఎస్‌పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలుబస్తీల్లో ఈ బ్యాగులను పంపిణీ చేశారు.

ప్రజలందరిపై వారాహి అమ్మవారి కృప ఉండాలి

● ఎమ్మెల్యే వివేకానంద్



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

గాజులరామారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వారాహి అమ్మవారి కృప భక్తులపై ఉండాలని టీఆర్‌ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ షిర్డీహిల్స్‌లోని వారాహి అనుగ్రహ పీఠం హర్షిత్‌మహరాజ్ గురూజీ ఆధ్వర్యంలో గురువారం ఆషాఢమాస నవరాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వారాహి అమ్మవారి కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. కార్యక్రమంలో రమేష్, బాలకిషన్, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

మహంకాళి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

● డీజేలకు అనుమతి లేదు : డీసీపీ రష్మి పెరుమాళ్

అడ్డగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని మహంకాళి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. గురువారం నార్త్‌జోన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకునేందుకు బోనంతో వచ్చే మహిళలకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫలహారబండ్ల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదన్నారు. జాతరలో అధికారులు, పోలీసులు భక్తులకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



జీడిమెట్ల సీఐ మల్లేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

డీజేలపై నిషేధం ఎత్తివేయాలి

● పోలీసులకు మై ఫ్రెండ్స్ సౌండ్స్ అసోసియేషన్ వినతి

జీడిమెట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డీజేలపై విధించిన నిషేధాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మైఫ్రెండ్స్ సౌండ్స్ లైటింగ్ అసోయేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం వివిధ పలువురు పోలీసులు అధికారులకు సంఘం సభ్యులు వినతి పత్రాలు అందజేశారు. అలాగే, తాము ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా డీసీపీ కార్యాలయాల నుంచి తమకు లైసెన్స్ మంజూరు చేయాలని కోరారు.

ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించండి

● మంత్రి తుమ్మలకు సంఘం సభ్యుల వినతి

పేట్‌బషీరాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలని ముదిరాజ్ సంఘం సభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం వారు మంత్రిని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించి పరిష్కరించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం సభ్యులు గుమ్మడి మధుసూదన్‌రాజు, పెంటయ్య, రమేష్, నరేందర్, నరసింహ, వెంకటేష్, చెన్నయ్య, శివ నరసింహ, సూర్యనారాయణ ఉన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేసిన ముదిరాజ్ సంఘం సభ్యులు



బీఎల్ఓ శిక్షణా శిబిరంలో పాల్గొన్న అధికారులు

అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలి

దుండిగల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): 18 ఏళ్ల వయస్సు నిండిన యువతీ యువకులంతా విధిగా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కుత్బుల్లాపూర్ ఈఆర్ఓ నర్సింహులు అన్నారు. ఈనెల 3 నుంచి17వ తేదీ వరకు నిర్వహించనున్న ఓటర్ నమోదు కార్యక్రమంపై బీఎల్‌ఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. దుండిగల్ మున్సిపల్ హాల్‌లో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న బీఎల్‌ఓలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గండిమైసమ్మ తహసీల్దార్ అబ్దుల్ మతిన్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, బీఎల్‌ఓ ఎలక్షన్ ట్రైనర్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

● ఉచిత ట్యూషన్



ప్రగతినగర్ ప్రభుత్వ పాఠశాల బాలికలకు కల్యాణ్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస్, ప్రశాంత్‌కుమార్, మల్లయ్య, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

(నిజాంపేట-ఆంధ్రజ్యోతి)



బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్రరావును గురువారం కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎంఎస్ వాసు తదితరులు.

-(జీడిమెట్ల-ఆంధ్రజ్యోతి)



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఆగస్టు 13న దివ్యాంగుల మహాగర్జన

బర్కత్‌పుర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15 వేలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆగస్టు 13న దివ్యాంగులు, ఆసరా పెన్షన్‌దారుల మహాగర్జన నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎల్‌బీ స్టేడియంలో మహాగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. దివ్యాంగ సంఘాల నేతలు ఎల్.గోపాల్‌రావు, అందె రాంబాబు, సుజాత సూర్యవంశీ, భవానీ చౌదరి, చెరుకు నాగభూషణం, కె.జంగయ్య, కొల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పక్కనే మట్టి కుప్పలు..!



ఆర్టీసీ కాలనీకి వెళ్లే రోడ్డుపై దర్శనమిస్తున్న బండరాళ్లు, మట్టికుప్పలు

- ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

చందానగర్, జూన్3 (ఆంధ్రజ్యోతి): కొంతమంది రోడ్లపైనే బండరాళ్లు, మట్టికుప్పలు, భవనాల వ్యర్థపదార్థాలు విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ పడేస్తుండడంతో రాకపోకల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని రోడ్లపై మట్టికుప్పలు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇస్తుంటాయి. పాపిరెడ్డి కాలనీ నుంచి హఫీజ్‌పేట్‌కు వెళ్లే రహదారిపై పలు చోట్ల బండరాళ్లు, మట్టికుప్పలను పడేశారు. దీంతో రాత్రివేళల్లో రాకపోకలు సాగించేవారు ప్రమాదాలకు గురవుతున్నారు. బండరాళ్లకు వాహనాలు ఢీకొనడంతో వాహనదారులు తీవ్ర గాయాలపాలవుతున్నారు. చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ వెనుక గల హుడాకాలనీ రోడ్డుపై పలు చోట్ల మట్టి కుప్పలు పడి ఉన్నాయి. ఈ మార్గాల్లో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ఇక్కడ నిత్యం పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. మట్టితోపాటు వ్యర్థాలను కూడా పడేయడంతో వాటి నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



చందానగర్ రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ కాలనీవరకు గల రోడ్డులో మట్టికుప్పలు

చర్యలు తీసుకుంటాం

రోడ్లపై బండరాళ్లు, మట్టిని పడవేసేవారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇస్తాం. రాత్రి సమయాల్లో ప్రైవేట్ వ్యక్తులు భవన నిర్మాణ వ్యర్థాలను తీసుకువచ్చి రోడ్లపై విచ్చలవిడిగా పడేస్తున్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

- నాగిరెడ్డి, ఏసీపీ, చందానగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారి



దేవునూరి అస్పత్రి ఎదుట మట్టి కుప్పల దర్శనం



ఒప్పంద పత్రాలు చూపిస్తున్న కోల్ ఇండియా అధికారి, హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్

బొగ్గు గనుల్లో హరిత విప్లవం

- పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి ● హార్ట్ ఫుల్‌నెస్ సంస్థతో ఒప్పందం

షాద్‌నగర్ అర్బన్/నందిగామ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా బొగ్గుతీసి నిరూపయోగంగా వదిలేసిన గనుల్లో పచ్చదనాన్ని పెంచి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో గురువారం బొగ్గు, గనుల శాఖలకు సంబంధించిన సలహా సంఘ సమావేశం జరిగింది. మంత్రి కిషన్‌రెడ్డితో పాటు సహాయ మంత్రి సతీష్‌చంద్ర దుబే, గనులశాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు, కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్, పలువురు సీఎండీలు పాల్గొన్నారు. నిరుపయోగంగా ఉన్న బొగ్గు గనుల్లో పచ్చదనాన్ని పెంపొందించి, పర్యాటక కేంద్రాలుగా వృద్ధి చేయడానికి శ్రీ రామచంద్రమిషన్ హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ నుంచి సాంకేతిక విజ్ఞానాన్ని, సలహాలను తీసుకోవాలని నిర్ణయించారు. మంత్రుల సమక్షంలో కోల్ ఇండియా, సింగరేణి సంస్థలతో రాంచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కోల్ ఇండియా లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ అచ్యుత్ ఘటక్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్‌తో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి, మార్చుకున్నారు.



ఆపరేషన్ ముస్కాన్‌పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా

ఆపరేషన్ ముస్కాన్ సాగాలి

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్ సాగాలని కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆపరేషన్ ముస్కాన్(11)పై సమీక్ష ఏర్పాటు చేశారు. పోలీస్, రెవెన్యూ, కార్మిక, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలతో కలెక్టర్ చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో అనాథ పిల్లలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. పని ప్రాంతాలు, బస్టాండ్లలో గుర్తించిన వారి వివరాలను సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ శైలజ, ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జాసన్, డీఈఓ రోహిణి, డీసీపీఓ శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ సమీక్షలో కలెక్టర్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌పై కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అరుంధతి పట్నాయక్ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 29 వేల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మొబైల్ ఎక్స్‌రే మిషన్లు అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు.

వాట్సాప్‌లో ఆస్తి పన్ను చెల్లింపు!

- అధునాతన సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్న జీహెచ్‌ఎంసీ

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పన్ను చెల్లింపునకు సాంకేతిక సేవల వినియోగ విస్తృతి పెంచాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. వాట్సాప్ ద్వారా బిల్లు చెల్లించే సేవలను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు చేపట్టింది. సాంకేతిక సంస్థల నుంచి ప్రతిపాదనల కోసం ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ(ఈఓఐ) నోటిఫికేషన్ ప్రకటించింది. వాట్సాప్‌లో బిజినెస్ అకౌంట్ ఓపెన్ చేయడం ద్వారా ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముతోపాటు సంస్థకు రావాల్సిన ఇతరత్రా ఆదాయాల వసూలుకు శ్రీకారం చుట్టనున్నారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్/డెబిట్ కార్డులు, యూపీఐ ద్వారా పన్ను చెల్లించవచ్చని ఓ అధికారి తెలిపారు.

వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని

'నూజివీడు సీడ్స్' ఎదుట రైతుల ఆందోళన

పేట్‌బషీరాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని సీడ్స్ పరిశ్రమ ఎదుట రైతులు గురువారం ఆందోళనకు దిగారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల్ గెరిల్ల తండాకు చెందిన 150మంది రైతులు డీసీఎం, కార్లలో తరలివచ్చి కొంపల్లి మున్సిపల్ పరిధిలోని నూజివీడు సీడ్స్ పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. తమకు రూ. 1.50 కోట్లు రావాలని, పండించిన పంటకు డబ్బులు ఇవ్వకపోవడంతో ట్రాక్టర్ల కిస్తీలు కట్టలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదన్నారు. సోమవారం డబ్బులు ఇస్తామని నూజివీడు సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ హరిప్రసాద్ రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.

డాక్టర్ల కోసం క్లినిక్ టు కెమెరా పేరిట బూట్ క్యాంప్

- ఆగస్ట్, సెప్టెంబరులో నిర్వహణ



మణి పవిత్ర

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అర్హత, నైపుణ్యంగల డాక్టర్లు ఆన్‌లైన్‌లో సమాచారం పంచుకోవడానికి ముందుకొస్తే అసత్య వార్తలను అడ్డుకోవచ్చన్నారు క్రియేటివ్ వెర్స్ స్టూడియో అధినేత్రి డాక్టర్ మణి పవిత్ర. క్లినిక్ టు కెమెరా అంటూ ఇటీవల తాము నిర్వహించిన బూట్ క్యాంప్‌నకు అపూర్వ స్పందన లభించిందని, అదే తరహా బూట్ క్యాంప్‌లను ఆగస్ట్, సెప్టెంబరులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్యాంప్‌లకు కొంతమంది డాక్టర్లు పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్‌లో అర్హత గల డాక్టర్లు కనిపించాల్సిన ఆవశ్యకతను వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని సంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం చాలామంది ఆరోగ్య సమాచారం రీల్స్ ద్వారా పొందుతున్నారు. యూట్యూబ్ వీడియోలలో చూసినదే అసలైన సమాచారమనుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో డాక్టర్లు నిశ్శబ్దంగా ఉండటం ఎంతమేరకు సబబు అని ప్రశ్నించారామె.

రియల్ ఎస్టేట్ పేరుతో భారీ మోసం

(5వ పేజీ తరువాయి)

వసూలు చేశారు. ఈ మొత్తానికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు ఇచ్చారు. వీరికి కొన్ని నెలల పాటు వడ్డీ చెల్లింపులు చేశారు. ఆ తరువాత పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన బాధితులు బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు బెంగళూరులో మహేష్‌ను, నెల్లూరులోని కందుకూరులో ఉజ్వలను అరెస్టు చేసినట్లు డీసీపీ తెలిపారు. అయితే, ఫైన్ సొల్యూషన్స్, వెస్ట్రన్ ఆక్వా పేరుతో మహేష్ మరో రెండు కంపెనీలను కూడా ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్లు ఆయన తెలిపారు. కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

గర్భాశయం తొలగించకుండానే అరుదైన సర్జరీ..!

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తీవ్ర రక్తస్రావం, గర్భాశయ ఫైబ్రాయిడ్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ మహిళకు మెడికవర్ ఉమెన్ చైల్డ్ ఆస్పత్రిలో వైద్యులు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు. గర్భాశయం తొలగించకుండా ఆమెకు సర్జరీ చేసినట్లు గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఖమ్మంకు చెందిన నందిత (35)మహిళకు పెద్ద గర్భాశయ ఫైబ్రాయిడ్ సమస్యతో వైద్యులను ఆశ్రయించగా గర్భాశయం తొలగించాల్సి ఉంటుందని చెప్పారు.

దీంతో ఆమె చికిత్సను వాయిదా వేస్తున్న క్రమంలో వారం క్రితం తీవ్రమైన రక్తస్రావంతో హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 3.7జీఎం/డీఎల్‌గా ఉండగా అత్యవసర విభాగంలో అడ్మిట్ అయ్యారు. నందిత పాల్ పరిస్థితి వేగంగా క్షీణించడంతో ఆమెకు ఇప్పటికే 16 యూనిట్ల రక్తం ఎక్కించారు. గర్భాశయ ఫైబ్రాయిడ్ పరిమాణం 10 సీఎం స్థానం కారణంగా, ప్రాణాంతక రక్త నష్టాన్ని నివారించడానికి హిస్టెరెక్టమీని సాధారణ చికిత్స నిర్వహిస్తారని, కానీ ఆమెకు ఫైబ్రాయిడ్‌ను తొలగిస్తూ గర్భాశయాన్ని సంరక్షించే ప్రక్రియ (అత్యవసర మయోమెక్టమీ)ను రోబోటిక్, లాపరోస్కోపిక్ సర్జన్ పృథ్వీ పెరుమ్, సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ అజయ్ వరుణ్ రెడ్డి, అనస్థీషియా డాక్టర్ శిల్ప సహకారంతో నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావాన్ని తగ్గించేందుకు, తాత్కాలిక గర్భాశయ ధమని అడ్డుకునే అధునాతన సాంకేతికతను ఉపయోగించామని, ఈ విధానం అధిక ప్రమాదంలోనూ ఫైబ్రాయిడ్‌ను సురక్షితంగా తొలగించేందుకు సహాయపడిందన్నారు. ఆమె పూర్తిగా కోలుకుందని డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు వివరించారు.

గర్భిణికి అరుదైన చికిత్స..

బంజారాహిల్స్: గర్భిణికి అరుదైన చికిత్స చేసిన వైద్యులు తల్లి, కవలల ప్రాణాలను కాపాడారు. బంజారాహిల్స్ టీఎక్స్ ఆస్పత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు వివరాలను వెల్లడించారు. జహీరాబాద్‌కు చెందిన అయేషా సిద్దికా గర్భవతి. 28 వారాల కవలలున్న గర్భంతో డీసీడీఏ, తరచూ రక్తస్రావంతో బాధపడుతూ ఆమె తమ ఆస్పత్రికి వచ్చింది. పరీక్షలు నిర్వహించగా ప్లాసెంటా ప్రీవియా ఉందని నిర్ధారణ అయిందన్నారు. క్యాత్‌ల్యాబ్‌లో ముందుగా రక్తస్రావాన్ని ఆపినట్టు చెప్పారు. ప్లసెంటా పూర్తిగా కవర్ చేసిన గర్భాశయంపై కత్తిరించడం ప్రమాదకరం కావడంతో రియల్‌టైమ్ అల్ట్రాసౌండ్ సహాయంతో కచ్చితమైన కోత విధించి కవల పిల్లలను సురక్షితంగా బయటకు తీసినట్టు చెప్పారు.



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఆగస్టు 13న దివ్యాంగుల మహాగర్జన

బర్కత్‌పుర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15 వేలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆగస్టు 13న దివ్యాంగులు, ఆసరా పెన్షన్‌దారుల మహాగర్జన నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎల్బీ స్టేడియంలో మహాగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న దివ్యాంగ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పలు దివ్యాంగ సంఘాల నేతలు ఎల్.గోపాల్‌రావు, అందె రాంబాబు, సుజాత సూర్యవంశీ, భవానీ చౌదరి, చెరుకు నాగభూషణం, కె.జంగయ్య, కొల్లి నాగేశ్వరరావు, బి.కె.నర్సింహ, ఎం.నర్సింహ, వంశ రాజ్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మహాకాళి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

డీజేలకు అనుమతి లేదు : డీసీపీ

అడ్డగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని మహాకాళి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. గురువారం నార్త్ జోన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకునేందుకు బోనంతో వచ్చే మహిళలకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫలహారబండ్ల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదన్నారు. జాతరలో పోలీసులు భక్తులకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గణపతి ఆలయంలో గురుపూర్ణిమ

రాయదుర్గం, జూలై3 (ఆంధ్రజ్యోతి): టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో గురుపూర్ణిమ ఉత్సవాలు ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5.30నుంచి సాయిబాబాకు కాగడ హారతి, ఉదయం 7నుంచి గణపతి, దత్తాత్రేయస్వామి, సాయిబాబాకు పంచామృతాభిషేకం, ఉదయం 8గంటలకు సాయి అష్టోత్తరాలు, విష్ణు సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తర పఠనం, ఉదయం 10గంటలకు సాయిబాబా సత్య వ్రతములు, అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు.

తడిపొడి చెత్తను స్వచ్ఛ ఆటోలకు అందించండి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

చందానగర్, హైదర్‌నగర్, జూలై3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ముఖ్యనగరాల సరసన గ్రేటర్ హైదరాబాద్ చేరాలంటే ప్రతీ ఒక్కరు ఇళ్లల్లోని చెత్తచెదారంను తడిపొడిగా చేసి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా వరకు, హైటెక్ సిటీ టవర్ నుంచి కమాన్ రోడ్డుకు ఇరువైపులా చెత్తచెదారం తొలగించేందుకు కావలసిన స్వచ్ఛ ఆటోలను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులకు ఆటోలను అందజేశారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ మెట్రోస్టేషన్ నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా వరకు, సైబర్‌టవర్ నుంచి హైటెక్స్ వరకు ఇరువైపులా ప్రధాన రహదారుల్లో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్‌కు చెందిన మూడు స్వచ్ఛ ఆటోలను డీసీ మోహన్‌రెడ్డి, ఏఎంహెచ్‌ఓ రవి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి డ్రైవర్లకు ఎమ్మెల్యే వాహనాలను అందజేశారు. కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి.మోహన్‌రెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

- కొండాపూర్ డివిజన్ మార్తాండ్‌నగర్, ప్రేమ్‌నగర్ కాలనీలో హరిశ్చంద్ర హిందూ శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన కార్యాలయంలో స్థానికులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే, శ్మశాన వాటిక అభివృద్ధికి కృషిచేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలో పూర్తిఅయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హరిశ్చంద్ర హిందూ శ్మశాన వాటిక అధ్యక్షుడు శ్రీనివాస్‌చౌదరి, ఉపాధ్యక్షుడు తిరుపతి, జనరల్ సెక్రటరీ సంతోష్, ట్రెజరర్ రాజు, రమేష్ పటేల్, వెంకటేశ్వరరావు, కట్ట శ్రీనివాస్, యాదగిరి, దామోదర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆటోలను కార్మికులకు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

యూత్ సభ్యులకు క్రీడా కిట్ల పంపిణీ



యూత్ సభ్యులకు క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

హైదర్‌నగర్, జూలై3 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వివేకానందనగర్, ఈనాడు కాలనీ, మాధవరం కాలనీ, సప్తగిరికాలనీ, ఆర్కే స్ట్రీట్, వెంకటేశ్వరనగర్ 33బ్లాక్, శాంతినగర్, రామకృష్ణనగర్, కమల ప్రసన్ననగర్, రీక్షాపుల్లర్స్ కాలనీల యూత్ సభ్యులకు క్రీడాసామగ్రి వాలీబాల్, షటిల్, క్యారం బోర్డులు, చెస్‌వంటి సామగ్రిని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, యువత క్రీడా సామగ్రి కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిభ, నైపుణ్యత, సామర్థ్యాలను వెలికితీసి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, హరినాథ్, ఎండీ ఇబ్రహీం, రాంచందర్, శ్రీనివాస్‌రెడ్డి, పురేరెడ్డి, చంద్రమోహన్‌సాగర్, లింగయ్య, శేఖర్, మేజేష్, లక్ష్మీనారాయణ, దయాసాగర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



సీసీరోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీలో నిర్మాణ పనులు జరుగుతున్న డ్రైనేజీ, సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మొగులమ్మ కాలనీలో నూతన డ్రైనేజీ లైను నిర్మాణ పనులు ఇటీవలే పూర్తయ్యాయి. త్వరలోనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, జాన్, సీహెచ్ బాస్కర్, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

ఎండీఎంఏ డ్రగ్ స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న డ్రగ్, సెల్‌ఫోన్

రాయదుర్గం, జూలై3 (ఆంధ్రజ్యోతి): ఎండీఎంఏ ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాయదుర్గం మల్కం చెరువులో ఓ వ్యక్తివద్ద ఎండీఎంఏ డ్రగ్ ఉందని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను బహదూర్‌పురాకు చెందిన మీర్ ఒమర్‌అలీగా గుర్తించారు. అతని వద్ద నుంచి 06గ్రాముల ఎండీఎంఏ, మొబైల్ ఫోన్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని,విచారించగా తన స్నేహితుడు ఇద్రిస్ నుంచి డ్రగ్ సేకరించినట్లు అంగీకరించాడు. పోలీసులు కేసు నమోదుచేసి ఒమర్‌అలీని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. పరారీలో ఉన్న ఇద్రిస్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న పాలకమండలి సభ్యులు

షిరిడీ సాయిబాబా వేడుకల కరపత్రం ఆవిష్కరణ

చందానగర్, జూలై3 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 10న జరిగే గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల కరపత్రాన్ని గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ పాలకమండలి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం గురుపౌర్ణమి ఘనంగా నిర్వహించుకుంటామని ఈ ఏడాది కూడా వైభవోపేతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చకులు మురళీధర్ శర్మ, అలయ పాలకమండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

సుందరీకరణతో చెరువులకు పూర్వవైభవం



గోపిచెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, జూలై3 (ఆంధ్రజ్యోతి): సుందరీకరణతో చెరువులకు పూర్వవైభవం వస్తుందని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. గురువారం గోపిచెరువు, చాకలి చెరువులను ఇరిగేషన్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపిచెరువు, చాకలి చెరువులోకి చేరుతుండటంతో కలుషితం అవుతుండటంతో యుద్ధ ప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు. ప్రత్యేక డైవర్షన్ ఛానళ్లను ఏర్పాటు చేసి మురుగునీరు చేరకుండా చూస్తామని, అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.

మంచిరేవులలో 5,6 తేదీల్లో నేచర్ క్యాంపు

రాయదుర్గం, జూలై3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం మంచిరేవులలోని ఫారెస్ట్ ట్రెక్‌పార్కులో సాయంత్రం 5నుంచి ఆదివారం ఉదయం 9.30గంటల వరకు నేచర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో టీం బిల్డింగ్, టెంట్ పిచింగ్, రాత్రిపూట అడవిలో నడక, నైట్ క్యాంపింగ్, క్యాంప్ ఫైర్, ఉదయం బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్, నేచర్ ట్రయల్ వంటి కార్యక్రమాలు ఉంటాయి. వారికి సాయంత్రం స్నాక్స్ రాత్రి భోజనం, ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కూడా అందిస్తామని తెలిపారు. క్యాంప్‌లో పాల్గొనేవారు 0-5 ఉచితం, 6-12వారికి 1,199, 13 ఏళ్ల కంటే ఎక్కువ వయసు వారికి 1999 చార్జ్ చేస్తారని తెలిపారు. ఆదివారం ఉదయం 6నుంచి 9గంటల వరకు బర్డ్‌వాక్, పక్షుల జాతులను గుర్తించడం, ఏఏ వాతావరణాల్లో, ఏ రకమైన వృక్షాలలో గూళ్లు కడతాయో తెలుసుకోవచ్చన్నారు.

ఎంపీ ఈటలకు ఆహ్వానం



కేపీహెచ్‌బీకాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో ఛత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలంటూ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆ సంఘం అధ్యక్షుడు కర్ర వేణుగోపాల్ ఆహ్వానం అందజేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు వివేకానంద విగ్రహ ప్రారంభం కార్యక్రమం ఉంటుందని వేణుగోపాల్ తెలిపారు.



రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్

- హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)



పాదయాత్ర

సీఎండీ ముషారఫ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి విద్యుత్ అధికారులు గచ్చిబౌలి సుదర్శన్‌నగర్‌లో గురువారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

- హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)